# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 15.09.2025




## ముల్కనూర్ మార్కెట్ యార్డులో కుక్కల స్వైర విహారం

## భయం బ్రాహతులకు గురవుతున్న వాహనదారులు

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 14 ఆదివారం)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ మార్కెట్ పరిధిలో నిత్యం వందలాదిమంది వాహనదారులు ప్రయాణిస్తూ ఉంటారు మార్కెట్ పరిధిలో తరచు వీధి కుక్కలు వాహనాలకు అడ్డు రావడం వలన నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి అంతేకాకుండా వాహనదారులపై దాడులు చేసే సందర్భాలు జరుగుతూనే ఉన్నాయి అంతేకాకుండా మార్కెట్ యార్డ్ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం ప్రతిరోజు మందలాదిమంది రోగులు చికిత్స కోసం కాలినడకన రావాలన్న భయం బ్రాతులకుగురు అయ్యే పరిస్థితి నెలకొంటుందని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే వీధి కుక్కల స్వైర విహారాన్ని నిర్మూలించి వాహనదారులకు మరియు ప్రభుత్వ ఆసుపత్రి పి హెచ్ సి సందర్శించే బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్పందించాలనిముల్కనూరమేజర్ గ్రామపంచాయతీ అధికారి మరియు సిబ్బందికివీధి కుక్కలపై చర్యలు తీసుకొని ప్రజలకు రక్షణ కల్పించాలని వాహనదారులు గ్రామ ప్రజలు తెలిపారు



## స్థానిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులను బరిలోకి దింపుతాం

### - ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 14:**



సంగారెడ్డి జిల్లా రానున్న స్థానిక ఎన్నికల్లో %త్రా×% నుంచి జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల ను బరిలోకి దింపుతామని ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ %త్రా×% రాష్ట్ర అధ్యక్షులు ప్రొపెసర్ గాలి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతామని బీసీలకు 50%, ఎస్సి, ఎస్టీ, మత మైనారిటీ, అగ్రకుల పేదలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీఆరెస్, బీజేపీ పార్టీ లు పేదలకు అధికారం దూరం చేస్తున్నాయని, ఎన్నికలు అంటే కోట్ల రూపాయలు ఖర్చు చేయాలనీ పేద వర్గాల ను ఎన్నికల్లో పాల్గొనకుండ డబ్బు రాజకీయం ఇక సాగదని అన్నారు. ప్రజల కు సేవ చేసే యువ నాయకులు, సామాజిక సేవకులు, విద్యావంతులు, మేధావులు, ఎన్నికల్లో పోటీలో ఉండాలని కోరారు. ధనవంతులు ఎన్నికల్లో ఓట్లు కొని ప్రజా ధనం లూటి చేస్తున్నారని ఆరోపించారు. సమసమాజం నిర్మాణం కావాలంటే సేవా దృక్పధం కలిగిన వ్యక్తులు ఎన్నికల్లో గెలుపొందాలని, త్వరలో నే అభ్యర్థులను ఎంపిక చేస్తామని అలిగే జీవన్ తెలిపారు.

## మనస్విని రెడ్డిని దీవించిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండలం జీల్గుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు ముచ్చ కిషన్ రెడ్డి మేనకోడలు శారీ ఫంక్షన్ కోతుల నడుమలోని రాజరాజేశ్వర గార్డెన్ లో జరుగగా అమ్మాయి మనస్విని రెడ్డిని ఆశీర్వదించిన ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్ ముచ్చ బుచ్చిరెడ్డి ముచ్చ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 14):**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కర్మన్ ఘాట్ లోని చంద్ర గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చల్లా నర్సింహ్మారెడ్డి సేవలు మరువలేనివని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మహా నాయకుడని కీర్తించారు. వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజలకు సేవ చేసే భాగ్యం వారికి ఆ భగవంతుడు కల్పించాలని, రాబోవు రోజుల్లో రాజకీయంగా అనేకమైన ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చల్లా నర్సింహ్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## తులసి చెట్టు మార్పులు మన భవిష్యత్తుకు సంకేతాలా ?...

**నీలగిరి వార్త సెప్టెంబర్ 14 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**

మన హిందూ ధర్మంలో తులసి చెట్టుకి ఎంతో ప్రాముఖ్యత,ప్రత్యేక స్థానం ఉన్నాయి.తులసి చెట్టుని హిందువులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఆధ్యాత్మికంగా తులసి చెట్టు ఇంట్లో ఉంటే అంతా మంచే జరుగుతుందని పెద్దల నమ్మకం. తులసి కేవలం ఆధ్యాత్మిక పరంగానే కాదు,ఆరోగ్య పరం గాను అంతే ప్రత్యేకం..తులసి మొక్క ఔషధాల గని..అనేక వ్యాధుల నివారణకు తులసి ఉపయోగ పడుతుంది. తులసి ఆకులతో పలు అనారోగ్యాలను కూడా దూరం చేసుకోవచ్చు.ఇవన్నీ మనకు తెలిసిన విషయాలే.. కానీ..,ఈ తులసి మొక్క తన సహజ రంగును కోల్పోవడమో, ఆకులు సడన్ గా ఎండిపోవడమో లేదా రాలిపోవడమో జరుగుతుంది. ఈ మార్పులను బట్టి ఇంట్లో వారికి భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు.

**తులసి చెట్టు మార్పులు మన భవిష్యత్తుకు సంకేతాలు...**

నిత్యం నీళ్లు పోస్తూ చక్కగా పెంచుతున్న తులసి చెట్టు ఆకులు సడెన్‌గా ఎండిపోవడం జరుగుతుంటుంది.అలా పచ్చగా కళకళ లాడుతున్న తులసి చెట్టు ఆకులు అకస్మాత్తుగా ఎండిపోతే,ఆ ఇంటి యజమానికి మరి కొద్ది రోజుల్లో ఆరోగ్యం పరంగా కీడు జరగబోతుందని అర్థం.ఏదైనా పెద్ద అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుందని అర్థం..తులసి చెట్టును ఉంచిన కుండీలో దానంతట అదే మరో తులసి మొక్క పుట్టుకు వస్తే ఆ ఇంట్లో వారికి కెరీర్ పరంగా మంచి జరుగుతుందట..అనుకున్న లక్ష్యాలు సాధిస్తారట..నీళ్ళు పోయకున్నా తులసి మొక్క బాగా పచ్చగా,ఏపుగా పెరుగుతుంటే ఇంట్లో వారికి అదృష్టం కలిసి రాబోతుందని అర్థం. భవిష్యత్తులో వారికి సంపద బాగా వస్తుంది...తులసి చెట్టు ఆకులు సడెన్‌గా వేరే ఏదైనా రంగుకు మారితే,ఆ ఇంట్లో ఉన్నవారు క్షుద్ర శక్తుల బారిన పడనున్నారని అర్థం. ఇంట్లో ఉన్న వారిపై ఎవరో తాంత్రిక, క్షుద్ర శక్తులు ప్రయోగించారని అర్థం. అలా ఎవరైనా గిట్టని వారు క్షుద్రశక్తులు ప్రయోగించినప్పుడే తులసి ఆకులు రంగు మారుతాయట తులసి చెట్టు ఏదైనా కారణాల వల్ల ఎండిపోతే వెంటనే దానికి నీళ్లు పోసి మళ్లీ పచ్చగా ఎదిగే వరకు జాగ్రత్తగా పెంచాలట.అలా చేయకపోతే మంచి జరగదని మన పూర్వీకుల నమ్మకం. తులసి చెట్టు ఎప్పుడూ పచ్చగా ఉన్న ఇంట్లో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలు వెల్లి విరుస్తాయట.ఇంట్లో వారికి ఎలాంటి సమస్యలు రావట.దీనిని బట్టి తులసి మొక్కని భక్తిగా పూజ చేయడమే కాదు.,తులసి మొక్క ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి. మొక్కలో మార్పులు గమనిస్తూ ఉండాలి.

**ప్రతి ఇంట్లో ఒక తులసి మొక్క తప్పక వుండాలి**

తులసి ఆరోగ్య దాయిని..,ఔషద గుణం కలిగినది..తులసీ స్మరణ మాత్రము చేతనే సర్వ పాపములు నశించును.తులసి మాలని స్పర్శించినంత మాత్రము చేతనే సర్వ వ్యాధులు నశించును.తులసి మొక్క ఉన్న ఇంటిని తీర్థ స్థలమని,తులసి కోట ఉన్న ప్రదేశం గంగా తీరంతో సమానమైన పవిత్రతను కలిగి ఉంటుందని పెద్దలు చెబుతుంటారు. రోజూ నిద్ర లేవగానే తులసి మొక్కను దర్శించడం,ప్రదక్షిణలు చేయడం వల్ల సప్త ద్వీపాలతో కూడిన సమస్త భూ మండలాన్ని,అందులోని తీర్థాలను, క్షేత్రాలను దర్శించినంత పుణ్యం లభిస్తుందని ఓ నమ్మకం...తులసి మొక్కను నాటినా,నీరు పోసినా, తాకినా,పోషించినా మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం.తులసి మొక్కతో హరిహరులను పూజిస్తే పునర్జన్మ ఉండదని చెబుతారు. సనాతన సంప్రదాయాల ప్రకారం ఆది, మంగళ,గురు,శుక్రవారాల్లో తులసి ఆకులను తుంచరాదు.తులసి ఆకులను తూర్పు,ఉత్తర ముఖంగా నిల్చుని మాత్రమే కోయాలి.ద్వాదశి, అమావాస్య,పున్నమి తిథులలో తులసి ఆకులను తుంచరాదు.రాత్రి వేళల్లోనూ,స్నానం చేయకుండా గానీ, పాదరక్షలతో గానీ తులసి మొక్కను ముట్టుకోరాదు.తులసి ఆకులను ఒంటిగా తుంచరాదు.మూడు ఆకుల దళంతో కలిపే తుంచాలి...తులసి మొక్క ఆకులు,కొమ్మలు,గింజలు, వేర్లు అన్నింటినీ వైద్య రంగంలో ఉపయోగిస్తారు.తులసి ఆకుల రసాన్ని జ్వరం, వాంతులు, విరేచనాలు, అతిసార, రక్తస్రావం తదితర వ్యాధులను తగ్గించడంలో వాడతారు. తులసి లోని శక్తివంతమైన యాంటీ బ్యాక్టీరియల్,



యాంటీ బయోటిక్ గుణాలు మన రోగ నిరోధక శక్తిని అభివృద్ధి చేస్తాయి.తులసి ఆకులను తీసుకోవడం ద్వారా లోపలి నుండి కళ్లె బయటపడేలా చేస్తుంది. యాంటీ మైక్రోబియల్ గుణాలు రోగ నిరోధక శక్తిని పటిష్ట పరుస్తాయి. అందుకే చాలా దగ్గు మందుల్లో తులసిని వాడుతుంటారు.తులసిని క్రమం తప్పకుండా తీసుకుంటే తలనొప్పి బాధలు మాయమై పోతాయి..అంతేకాదు,తులసిని రోజూ తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు సమర్థంగా పనిచేస్తాయి.తులసిలోని ఇమ్యునో మోద్యులేటరి గుణాలు రోగ నిరోధక శక్తిని తిరిగి ఉద్దరించడంలో తోడ్పడతాయి.యాంటీ అలర్జిక్, యాంటీ ఇన్ఫ్లమేటరి గుణాలు,అలర్జీ సంబంధిత అనారోగ్యాలను నయం చేస్తాయి..శరీర వ్యవస్థను పటిష్ట పరుస్తాయి.

## ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టు మోడెం బాలకృష్ణ పార్ధివదేహానికి నివాళులర్పించిన మధుయాష్కీ గౌడ్

### - ఆపరేషన్ కంగారును వెంటనే ఆపాలి మావోయిస్టులను చర్చలకు పిలవాలి: మధుయాష్కీగౌడ్

**హైదరాబాదు నీలగిరి వార్త**

పోలీస్ ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు మోడెం బాలకృష్ణ పార్థివదేహాన్ని చాదర్ ఘాట్లోని వారి నివాసం వద్ద కు వెళ్లి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో పుట్టిన బాలకృష్ణ ఆ రోజుల్లోనే ఇంజనీరింగ్ చదివి.. నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారని, ఇంగ్లీషులో ఉన్న బ్రిటిష్ కాలం నాటి జైల్ మాన్యువల్ ను తెలుగులో అనువదించిన మొదటి వ్యక్తి బాలకృష్ణ గారన్నారు. మావోయిస్టు ఉద్యమంలో చేరి ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు.

మావోయిస్టులంటే ఉగ్రవాదులు కాదని, సమాజంలో దోపిడీ, అన్యాయాలను ప్రశ్నించేవారన్నారు. మావోయిస్టులు అడుగుతున్న ప్రజలకు సామాజిక, ఆర్థిక న్యాయం లాంటి సమస్యలను పరిష్కరించకుండా.. వారిని లేకుండానే చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పినా, వారిని పిలవకుండా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతమొందించడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ-అమిత్ షా లు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనీయమన్నారు. 2026 మార్చి 31 వరకు మావోయిస్టులు లేకుండా ఏరి వేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమని, కానీ అదే మర్చి 31, 2026 వరకు దేశంలో పేదరిక నిర్మూలన చేపడుతాం... ఆర్థిక అసమానత రూపుమాపుతాం.. నిరుద్యోగం నిర్మూలిస్తాం.. అని చెప్పాలిగే దమ్ముందా కేంద్ర ప్రభుత్వానికని ప్రశ్నించారు. తనకు అనుకూల పారిశ్రామిక వేత్తలకు దేశంలోని సహజ సంపదలను దోచి పెట్టేందుకే నక్సలిజం నిర్మూలన తప్పా.. దేశంలో పేదల హక్కుల రక్షణ,



వారి సమస్యల నిర్మూలనకు కాదన్నారు.

హింసకు హింస పరిష్కారం కాదు. తుపాకీతో సమస్యలు తీరవన్నారు. వెంటనే ఆపరేషన్ కగార్ ను ఆపాలని, మావోయిస్టులను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. దేశంలోనే ఉంటున్న దేశ పౌరులైన మావోయిస్టులను చంపడం హేయమైన చర్య అన్నారు. ప్రజలు ఎవరైనా మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్స్ అని ముద్ర వేసి అణిచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. మోడెం బాలకృష్ణ సతీమణి జైల్లో ఉన్నదని, బాలకృష్ణ దహన సంస్కారాలకు కూడా బెయిల్ ఇవ్వకపోవడమంటే ప్రభుత్వానికి మానవత్వం లేనిదని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 14):**

సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతో మంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు తమ ఆర్థిక ఇబ్బందుల రిత్యా మధుయాష్కీని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. వనస్థలిపురం కు చెందిన పారంద పావని (రూ. 21,000/-), వియ్యపు సాంబశివరావు ( రూ. 21,000/-), ఉడుముల సుధాకర్ రెడ్డి (రూ.60,000/-), ఎల్బీనగర్ కు చెందిన చౌకత్ సురేష్ (రూ. 60,000/-), దిల్ షుక్ నగర్ చెందిన సిరందాసు శ్రీదేవి (రూ. 58,500/-), కర్మన్ ఘాట్ కి చెందిన జి సతీష్ (రూ. 23,000/-), వనస్థలిపురం కు చెందిన సిర్సుల్లా రాకేష్ (60,000/-), హయత్ నగర్ కు చెందిన లింగం శ్రీశైలం (30,000/-) లకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి.. చెక్కులను వనస్థలిపురం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి



సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, చెన్నగోని రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు బోద రాజశేఖర్, విజయ భాస్కర్ రెడ్డి, కొండూజు శ్రీనివాస్, రమేష్, దాసరమోని శ్రీనివాస్, శరత్ యాదవ్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

వైద్యం విద్య లయన్స్ క్లబ్ కు రెండు కళ్ళు లాంటివని వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు పాఠశాలలో మోటివేషన్ క్లాసులను నిర్వహిస్తూ విద్యా వైద్యభివృద్ధికి కృషి చేస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ మండలంలోని గన్యా నాయక్ తండాలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నేనావత్ కిషన్ నాయక్ ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసి ఆయనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ యశోద మలక్పేట ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి, బీపీ, షుగర్, 2డికే ,ఈసీజీ, తోపాటు గైనక్, జనరల్ మెడిసిన్ పదిమంది వైద్యులతో ఏర్పాటు చేసిన శిబిరంలో రెండు వందల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి 15 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయటానికి చేయాలని గుర్తించి మందులు అందించామని తెలిపారు. నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ తండాలలో యశోద ఆసుపత్రి లాంటి వైద్య బృందం వచ్చి ఉచితంగా లయన్స్ క్లబ్ ద్వారా అందించడం అభినందనీయమని తెలిపారు. తాను విద్య వైద్యానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తన గ్రామంలో ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన కిషన్ నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లకుమారపు మల్లయ్య , ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, జెడ్ సి వనం శ్రీనివాసులు , చైర్మన్ నీల బుచ్చయ్య, కోచేర్మెన్ మాండం నారాయణ సింగ్ , డిసి గాజుల రాజేష్, పగిడిమర్రి శ్రీనివాస్, గోవిందు కొండయ్య, శ్రీనివాస్ గుడిపల్లి టీచర్, శివకృష్ణ, ఆప్తమలిస్ట్ హరి,వీఆర్వో శ్రీధర్, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 15**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో ఘనంగా దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు లు నిర్వహించడం జరిగింది మద్దిరాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి రాంరెడ్డి రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు ముందుగా దామోదర్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం అధ్యక్షులు కేక్కట్ చేసి మిఠాయిలు పంచి భానాసంచకాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా అవిలమల్లు మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విశిష్ట సేవలు అందిస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటూ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాలలో మనకంటూ చెదరని ముద్ర వేసుకున్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగెల్లి అరుణ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి తాళ్లపల్లి సురేష్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న మద్దిరాల గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ శ్యాంసుందర్ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మల్లారపు కృష్ణ మల్లారపు కాశయ్య మండల అధ్యక్షులు కుజ యల్లెష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుల్తాన్ నరేష్ మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కసన బోయిన లింగమూర్తి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రపంచ దేశాలకు ఆదర్శంగా సనాతన ధర్మం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రపంచ దేశాలకు ఆదర్శంగా సనాతన ధర్మం నిలుస్తోందని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్లో సనాతన ధర్మ పరిరక్షణ అలయన్స్ కమిటీ ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ ఆధ్యాత్మిక సంఘాల ఐక్యత, స్వామీజీలు పీఠాధిపతులు గురూజీలతో సనాతన ధర్మంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వామిజిలు మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో ఏళ్లుగా సనాతన ధర్మం విరాజిల్లుతుందని కొనియాడారు. రానున్న రోజుల్లో కాషాయానికి విలువ పెరుగుతోందని కొనియాడారు. మహా కుంభమేళాలో 15 కోట్ల మంది హిందువులు పాల్గొన్నారని కొనియాడారు. హిందువులలో ఉన్న అనైక్యత కారణంగా సనాతన ధర్మం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల్లో ఉన్న అంతర్ యుద్ధాన్ని వదులుకొని సనాతన ధర్మం కొరకు కృషి చేయాలన్నారు. హిందువుల ఏకైక ఆయుధం నాలుక అని, ఇతర మతస్తుల వల్ల జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ప్రతి హిందువు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ బీరెల్లి చంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు, సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ , మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ , మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, జాతీయ స్వామీజీ, పీఠాధిపతి సాధువుల అధ్యక్షులు అంబికేశ్వరానంద స్వామీజీ, కక్కిరేని చంద్రశేఖర్, రాచర్ల కమలాకర్, ఈగ దయాకర్, బ్రాహ్మణపల్లి మురళీధర్, నూకా వెంకటేశం గుప్తా, రాచర్ల వెంకటేశ్వరరావు, తోట శ్యాంప్రసాద్ ,పగిళ్ల సుమిలా చంద్రారెడ్డి, సలిగంటి వీరేంద్ర, చలమల్ల నరసింహ, శ్రీపాద లక్ష్మణ చారి , బోనగిరి ఉష శ్యాం ప్రసాద్, బీరెల్లి కిరణ్ కుమార్ రెడ్డి, తాడూరి నరసింహ చారి గుమ్మడవెల్లి శ్యామ్, నమిలిపురి నరేందర్, రమణారెడ్డి, దాచేపల్లి శైలజ, సంధ్య, రాచర్ల లక్ష్మి, సువర్ణ , సునీత, లలిత, స్వామీజీలు శివ రుద్ర స్వామి, సోమేశ్వర స్వామి భువనేశ్వర్ అగోరి, రుద్ర శివ మౌన సరస్వతి స్వామియోగా సాధకుల తో పాటు సుమారు 50 మంది స్వామీజీలు, భక్తులు పాల్గొన్నారు..







# ఈనెల 16న,జగన్నాథపురం గ్రామంలో తెలంగాణసాయుధ రైతంగా పోరాటా అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 14**

మునగాల:తెలంగాణసాయుధ రైతాంగ పోరాటం తెలంగాణ వ్యాప్తంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బర్రి శ్రీరాములు అన్నారు

ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మునగాల పరగణ ప్రాంతం జమిందార్ ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో మట్టి మనసుల యదను తట్టి ఎట్టి బ్రతుకులను విముక్తి గాయించిన అమరవీరుల ను యాది చేసుకుంటూ ఈనెల 16న జగన్నాథపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల 76వ వారోత్సవాల సభను జయప్రదం చేయాలని ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, హాజరవుతున్నారు. ఈవారోత్సవాల సభ సందర్భంగా మండలకమిటీసభ్యులు పార్టీ శాఖ కార్యదర్శులు పార్టీసభ్యులు హాజరుకావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,మండలకార్యదర్శివర్గ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వీరబోయిన వెంకన్న, బోళ్లకృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# తల్లిదండ్రుల సమావేశం

**తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే పిల్లల భవిష్యత్ మారుతుంది హెచ్ డబ్ల్యూ ఓ రుణాదేవి**

**దేవరకొండ నీలగిరి వార్త**

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి క్రమశిక్షణలో విద్యార్థుల మార్పు తేవచ్చని హెచ్ డబ్ల్యు రుణాదేవి అన్నారు. ఆదివారం ఎస్సీ హాస్టల్లో కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శశికళ సూచన మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో బాలికల వసతి గూడెంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోపాటు, క్రమశిక్షణ, మర్యాద సహకారం లాంటి విలువలు వసతి గృహంలో నేర్చుకుంటారని ఆమె చెప్పారు. విద్యార్థుల్లో చదువుతోపాటు మంచి ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే పిల్లల్లో స్నేహభావం పొందుతారని ఆమె చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్య, పుస్తకాలు, వసతులు, నాణ్యమైన ఆహారం అందిస్తున్నందున విద్యను నేర్చుకొని భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని చెప్పారు. విద్య నేర్పిన వసతిగృహాలు అయితే పుట్టిన ఇల్లు సొంతూరులో అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ సుందరయ్య, రామస్వామి, లింగయ్య, ఏఎన్ఎం, కవిత తదితరులు ఉన్నారు.




# దామన్న అంటే కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్

**తన జీవితమంతా కాంగ్రెస్ లోనే పనిచేసిన గొప్ప నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పాటు శాసనసభ్యుడుగా మంత్రిగా పనిచేసిన నాయకులు మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని, రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమం లో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సంవత్సరంలో 365 రోజులు అండగా ఉండి ఏ సమయంలో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అండగా నిలిచారని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో దామన్న అంటే కాంగ్రెస్ పార్టీ అనే విధంగా ఆయన పేరు తెచ్చుకున్నారని అన్నారు. 1985లో తెలుగుదేశం పార్టీ ప్రాబల్యము నడుస్తున్న సమయంలో ఆయన తుంగతుర్తి నుంచి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించారని అలాగే 1994లో ఇండిపెండెంట్గా గెలిచి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారని, టిడిపి ఆదిపత్యం నడుస్తున్న కాలంలో తుంగతుర్తి, సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటూ ఆయన కార్యకర్తలకు అండగా నిలిచారని తెలియజేశారు. టిడిపి పార్టీలో చేరవలసిందిగా 1994లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కోరినప్పటికీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సున్నితంగా తిరస్కరించారని వారు చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి ఎస్సారెస్పీ కాలువలు తవ్వించారని, సూర్యాపేటకు ఎస్సారెస్పీ నీళ్లు రావడానికి ముఖ్య కారణం రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాత్రమేనని వారు చెప్పారు. నేటి తరం నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ,మాజి కౌన్సిలర్ బైరు శైలేందర్, వేములకొండ పద్మ, చింతమల్ల రమేష్, నాగుల వాసు, రావుల రాంబాబు,పోలబోయిన నరసయ్య యాదవ్, చంచల నిఖిల్ ,గడ్డం వెంకన్న,ఆలేటి మాణిక్యం, సాజిద్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**- సిపిఐ మండలకార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 14**




మునగాల:తెలంగాణసాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని,పోరాట చరిత్ర చెరిపితే చెరిగిపోనిదని, అదే స్ఫూర్తితో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటంచేయాలని సిపిఐ మండలకార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు.ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం భవనం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించి, అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ పోరాటం వల్లే పోలీస్ యాక్షన్, భూస్వామ్య వ్యవస్థ పతనమైనదని, భూ సంస్కరణ ఏ జెండాతో దేశం ముందుకు వచ్చిందని అన్నారు. భూర్జువపార్టీలు ఆనాడు జరిగిన పోరాటంలో ఎక్కడ కూడా కనిపించని వారు తెలంగాణ సాయుధ పోరాటాన్ని మత పోరాటంగా వక్రీకరిస్తున్నారని అన్నారు.తెలంగాణసాయుధ పోరాటంలో ఆనాడు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ధర్మబిక్షం, భీమ్ రెడ్డి నర్సింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు,చాకలి ఐలమ్మ, మగ్దం మొయినుద్దీన్ పోరాటాలు చేశారని తెలిపారు. మునగాల వరగాణ ప్రాంతంలో 36 మంది వీరమరణాలు పొందారని, 26 మంది కాల్పుల్లో మరణించారని అన్నారు.ఈప్రాంతంలో ముఖ్యులు సీమ గురవయ్య, తొలి అమరుడని, ఉప్ప రామయ్య, గట్టు గోపాలకృష్ణయ్య, కేశబోయిన ముత్తయ్య, సుంకర లక్ష్మి నర్సయ్య, ఉప్పల లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల రఘునాదం, లు పోరాటాలు చేసినవారిలో ఉన్నారని అన్నారు.

ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి, సాలెరవి, శివ కొండగాని శ్రీను, దేశగాని శ్రీను, జక్కుల శేఖర్, సిపిఎం నాయకులు బర్రి శ్రీరాములు, స్టాలిన్ రెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, నాయకులు రమేష్, కందిబండ సత్యనారాయణ, యూగేందర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కుడకుడ లో అన్నదాన కార్యక్రమం

**ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గం ప్రజల హృదయాలలో ఎల్లప్పుడు కొలువై ఉంటారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉన్నారని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ జడ్పీ హైస్కూల్ నందు సూర్యాపేట ఒకటో వార్డు, రెండో వార్డు,14వ వార్డు,15వ వార్డు నాయకులు వేములకొండ పద్మ, చింతమల్ల రమేష్, తన్వీర్ పాషా, పంతంగి దశరథల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వార్డు ప్రజలకు అన్నదానం చేశారు.. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజి మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు...



# పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ నిధులను విడుదల చేయాలి

**- రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉచితంగా ప్రైవేట్ స్కూళ్లలో చదువుకునే బిఏఎస్ పథకానికి ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలి**

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పిఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్**

**తెలంగాణ నీలగిరి వార్త,**

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.80 కోట్ల బీఏఎస్ పథకం నిధులతో పాటు, ఈ ఏడాది రూ.130 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదాని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పిఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. కరీంనగర్ పట్టణంలోని స్థానిక పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పాల్గొన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్ షీప్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేయవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని నియామకం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన్నాటి నుండి ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని అన్నారు. దీనివల్ల నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్ళ (బిఏఎస్) పెండింగ్ నిధుల విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 150 బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను (బిఏఎస్) ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రవేట్ స్కూళ్లలో విద్య కోసం నిర్వహిస్తుండడం ప్రభుత్వానికి తెలిసిందే కాదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ స్కూళ్లలో మొత్తం 25,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు, ఇందులో 18,000 మంది ఎస్సీ కేటగిరీకి, 7,000 మంది ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారని సమాచారం ఉంది. ఈ పథకం కింద చదువుకుంటున్న విద్యార్థులందరూ నిరుపేద ప్రజలకు సంబంధించిన విద్యార్థులు ఎంతోమంది పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చే ఈ పథకాన్ని నీరుగార్చకుండా కొనసాగించాలని కోరారు. కాలేజ్ విద్యార్థుల చదువుల కోసం పెండింగ్లో ఉన్న వెంటనే పెండింగ్ బకాయిలతో పాటు, రాష్ట్రంలో విద్యాసంస్థలకు మొదటి టర్మ్ స్కాలర్షిప్ నిధులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్, మంచిర్యాల జిల్లా అధ్యాక్షురాలు జగజపుల లలిత, ముత్యం అశోక్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజారామ్ రెడ్డి, పార్టీ నాయకులు గందే కోమురయ్య ముదిరాజ్, బాల కవిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అగచాట్లు ఇంకెన్నాళ్లు

## - కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి, హుజూర్ నగర్

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

నియోజకవర్గ వ్యాప్తంగా పంటల సాగు పనులు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ముందు చూపులేనితనం కారణంగా రైతులకు యూరియా దొరకక రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎరువుల కేంద్రాల చుట్టూ తిరిగే అగచాట్లు తప్పడం లేదని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ప్రభుత్వం చేతగానితనం వల్ల రాష్ట్రంలో రైతులకు యూరియా సమస్య ఉత్పన్నమైందని ఆరోపించారు మిర్యాలగూడ డివిజన్ పరిధిలో హుజూర్నగర్ నియోజకవర్గానికి సంబంధించి వివిధ మందుల కంపెనీల నుండి రైల్వే వ్యాగన్ల ద్వారా సరఫరా చేయబడిన అధిక భాగం సుమారు 70% యూరియా మార్క్ పెయిడ్ ద్వారా వ్యవసాయ సహకార సంఘాలకు మన గ్రోమోర్ మరియు ఆగ్రోస్ కేంద్రాలకు సరఫరా చేయుచుండగా మిగిలిన సుమారు 30 శాతం యూరియాను 50కి మందికి పైగా డీలర్స్ 200 పైగా షాపులు ఉన్నప్పటికీ వారందరికీ యూరియా అమ్మే అవకాశం ఇవ్వకుండా మిర్యాలగూడ హుజూర్నగర్ పరిధిలో ఉన్న ఐదుగురు డీలర్స్ కు మాత్రమే యూరియా అందిస్తూ పరోక్షంగా అధికార యంత్రాంగమే యూరియా బ్లాక్ మార్కెట్ కి తరలి పోయే అవకాశం కల్పిస్తున్నారని దుయ్యబట్టారు బ్లాక్ మార్కెట్ ద్వారా పక్క దారి పడుతున్న యూరియాను అరికట్టి రాష్ట్ర రైతాంగానికి అందించవలసిన బాధ్యత కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు అచేతనంగా ఉండి చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు కొందరు ప్రైవేట్ డీలర్స్ యూరియాను బ్లాక్ చేసి తమ ఏజెంట్ల ద్వారా గ్రామాలకు తరలించి అక్కడ రైతాంగానికి అధిక రేట్లకు 500 నుండి 650 రూపాయల వరకు అమ్ముకుంటూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని వాపోయారు ముందు చూపులేని ప్రభుత్వ అలసత్వం అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పొలం పనులు వదులుకొని ఎరువుల కేంద్రాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు నియోజకవర్గంలో 40 రోజుల క్రితం నాటుపెట్టిన పొలాలకు సైతం మొదటి దప చల్లుకోవడానికి యూరియా దొరకక రైతులు అనేక అగచాట్లు పడుతున్నారని అన్నారు



ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రంలో ఎటువంటి ఎరువులు విత్తనాలు కరెంటు నీళ్ల కొరత లేకుండా కెసిఆర్ పాలన రైతులకు స్వర్ణ యుగంగా ఉండేదని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తెలంగాణలోనే అధిక వరి పండించిన జిల్లాగా కీర్తికెక్కిందన్నారు నేడు రేవంత్ రెడ్డి పాలనలో మేలైన విత్తనాలు సరైన కరెంటు సమయానికి ఎరువులు దొరకక వ్యవసాయం రంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు ఇప్పటికే నా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని నియోజకవర్గంలో యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు అద్దంకి సైదేశ్వర రావు గల్లా సైదులు షేక్ అలీ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు మండల పార్టీ ఉపాధ్యక్షులు కట్టా సతీష్ కుమార్ మల్లెపల్లి నరసింహారావు మండల నాయకులు మండల నాయకులు ఎండి ముజీబ్ తోట బిక్షం గండు సైదులు కడియాల రమేష్ తోట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# "జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ యువనేత నవీన్ యాదవ్ కి ఇవ్వాలి

### బీ.సీ.విద్యార్థిసంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 14**



మునగాల:జూబ్లీహిల్స్ జరగబోయే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున యువ నేత వల్లాల నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ కు చెందిన నవీన్ యాదవ్ గత 20 సంవత్సరాలుగా నవనిర్మాన్ అనే స్వచ్ఛంద సంస్థ పేరుతో ఎంతోమంది పేదలకు సహాయం చేశారని అలాగే పేద విద్యార్థులకు కోచింగ్ ఇప్పించి ఎంతోమంది గవర్నమెంట్ ఉద్యోగాలకు ఎంపికయ్యాలా చేశారని అన్నారు నవీన్ యాదవ్ లాంటి నాయకుడు ఎమ్మెల్యే అయితే ఎంతోమంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు గత ఎన్నికలలో కూడా స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే చేజారిందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం బీసీల తరఫున నవీన్ యాదవ్, కు జూబ్లీహిల్స్ టికెట్టు ఇవ్వాలని అన్నారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, నవీన్ యాదవ్ లాంటి నిజాయితీపరుడు ఎమ్మెల్యే అయితే ఎంతోమంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఫెయిల్

## - టిపిటిఎల్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 14:**

విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫెయిల్ అయ్యాయని తెలంగాణ ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యతరగతి విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపే విధంగా ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. విద్యారంగాన్ని మతోన్మాద కాషాయ కరణ చేయడం కోసం జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముల్కలపల్లి రాములు మాట్లాడుతూ...రాష్ట్రంలో విద్యా కోనసాగించే %బాజ,నా,దీజ% పేద మధ్యతరగతి విద్యార్థుల బకాయి లో వున్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వేంటనే విడుదల చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీ లో కుసున్న తరువాత కనిసం తెలంగాణ రాష్ట్రం లో విద్యా శాఖ మంత్రి ని నియమించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయనఅన్నారు.

ఈ కార్యక్రమంలో %బాఖీ×% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సోషల్ మీడియా బాధ్యులు భరత్ ,కుర్ర సైదా నాయక్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచంకావ్య, స్పందన తదితరులు పాల్గొన్నారు.




# సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 14:**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులనుబానిసలుగా మార్చే విధానంపై సమరశీలఉద్యమాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సిఐటియు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి చేయడానికి విద్వేష రాజకీయాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే కార్మిక వర్గ సమస్యలు పరిష్కరిస్తామని, అందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అచ్చిని బీరప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు వరికుప్పల ముత్యాలు, సుధాకర్, రాము, సైదులు, వేదవతి, రాణి శంకరయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలలో మెరిసిన డిస్ట్రిక్ట్ 104 ఎ విఎస్ కె గరుడ జట్టు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సేవే కాదు, స్నేహం, ఉల్లాసంగా నాలుగు రాష్ట్రాలు 13 జిల్లాల ఆర్య వైశ్య సోదరుల తో మమేకమై ఎంతో ఉత్సాహంగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ 104 ఎ సభ్యులు క్రీడలలో పాల్గొనటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని కేబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ అన్నారు.

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా కని విని ఎరుగని రీతిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చెన్నై లో వాసవి ప్రీమియర్ లీగ్ టి 7 - ఇండోర్ టర్ఫ్ మ్యాచ్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా తరుపున డిస్ట్రిక్ట్ వి104%బా% నుండి విఎస్ కె గరుడ టీమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామ కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కెప్టెన్ వెంపటి శబరి నాథ్ , వైస్ కెప్టెన్ బిక్కుమల్ల అనుదీప్, మంచాల శశాంక్, మంచాల సుధేష్ ,మంచాల సుహాస్, తాటికొండ ఉమాశంకర్ చల్లా లక్ష్మయ్య ,చల్లా తరుణ్ చక్కా గోపీనాథ్ (మేళ్లచెరువు) దామెర సాయితేజ (మేళ్లచెరువు)క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణమంచాల శ్రీను బెస్ట్ అవార్డ్ ను అందుకున్నారు. టీం సభ్యులను ఆర్గనైజర్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ సుజాత రమేష్ బాబు సన్మానించి సర్టిఫికెట్స్ అవార్డ్స్ అందచేశారు.





# ఎన్ హెచ్ నిర్మాణ పనుల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

### అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-14:**

జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి రహదారికి ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్ కొరకు 6.22 ఎకరాల భూసేకరణ చేయాలన్నారు. ఇందులో 3.16 ఎకరాలకు ఇప్పటికే అవార్డ్ పాస్ చేసినట్లు, మిగతా 3.06 ఎకరాలకు భూసేకరణ కు చర్యలు వేగవంతం చేయాలన్నారు. మేజర్ బ్రిడ్జి, వియుపి లు ఈ నవంబర్ లోగా, ఆర్ఓబి డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. కొదుమూరు వద్ద 400 కెవి ఇహెచ్ టి షిఫ్టింగ్ పనులు రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమావేశమై పూర్తిచేయాలన్నారు నాగపూర్-అమరావతి ప్యాకేజి-1 మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ లోగా పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎన్ హెచ్ఏఐ పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మండల దుకాణదారుల అధ్యక్షునిగా కాశయ్య గౌడ్

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 15**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో దుకాణదారుల అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో ఆదివారం దుకాణదారుల అధ్యక్షున్ని ఎన్నుకున్నారు మండల దుకాణదారుల అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్లారపు కాశయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా పెద్దూరి తులసీదాస్ ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ కోశాధికారిగా ముడుపు సతీష్ కార్యదర్శిలు భూపతి కృష్ణ కొండ మధు బత్తుల ఉమేష్ జంబారపు సంపత్ ఎం డి పాష సలహాదారులుగా మల్లారపు కృష్ణ చిత్తలూరి యాదగిరి ఎలిపెద్ది మల్లారెడ్డి తునికి శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగినది



# స్వామివారికి వెండి తాంబూళం బహుకరణ

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం లో ప్రతిరోజు జరిగే శ్రీ స్వామివారి నిత్య కళ్యాణనికి తలంబ్రాలకు సుమారు ఒక లక్ష రూపాయలు విలువ చేసే వెండి తాంబూళం ని.యరగాని భిక్షంగౌడ్ ధర్మపత్ని సుజాత దంపతులు కుమారులు:- యరగాని వేణు కుమార్. యరగాని సాయికుమార్ గార్లు బూరుగడ్డ గ్రామం వాస్తవ్యులు సమర్పించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పద్మనాభ చార్యులు. బదిరి నారాయణ చార్యులు. ఎంపీ లక్ష్మణరావు. శేషగిరిరావు. యరగాని కిరణ్ గౌడ్. కానుగు నరేష్. %జప్త్ర%.రాజేష్. తదితరులు పాల్గొన్నారు,



# తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా శ్రీ చెరుపల్లి కృష్ణ నియామకం

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 14:**

తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నల్గొండ జిల్లా గట్టుపల్ మండల కేంద్రం చెందిన చెరిపెల్లి కృష్ణను ఆ సంఘం నాయకులు ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ...రాష్ట్ర కార్యవర్గ లో బాధ్యత కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, నా సేవలు సంఘ బలోపేతానికి మీసేవ మిత్రులకు దోహదపడేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశ్విన్ గౌడ్ ,జగదీష్ , లచ్చన్నా, ఉపాధ్యక్షులు పనస చంద్రశేఖర్,శివకుమార్, కోశాధికారి గొట్టిపర్తి శ్రీకాంత్, రాష్ట్రంలో నుంచి కార్యక్రమానికి వచ్చిన జిల్లా అధ్యక్షులు ,కార్యదర్శులు మరియు మీసేవ ఆపరేటర్స్ లు పాల్గొన్నారు.



## టైలర్స్ కు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించండి

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి

దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 14 :**

ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన టైలరింగ్ వర్కర్స్ కు 303, 304 సర్వే నెంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని తెలిపారు. అట్టి స్థలములో ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ కానీ, రోడ్లు కానీ, వాటర్ సౌకర్యం కాని లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చుచేసి 30 ఇండ్లు, 80 బేస్మెంట్స్ నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని అమృతం శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రొక్లైన్లతో కట్టిన ఇండ్లు, బేస్మెంట్స్ అన్ని కూల్చివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అది స్థలంలో అర్ధరాత్రి మట్టి పోశారని వాపోయారు. అదేవిధంగా మళ్ళీ నిర్మించుకున్న ఇండ్లను కూడా కూల్చివేశారని తెలిపారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృతం శ్రీనివాస్ కు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు హల్ చల్ చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఇందిరమ్మ ఇండ్ల కోసం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని సహాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమగ్ర విచారణచేసి ప్రభుత్వం ఇచ్చిన లే-అవుట్ మ్యాప్ కు ఆధారంగా హద్దులు నిర్ణయించి మా ఇళ్ల స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్.ఎం సుశీల, వి. నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 10321 కేసులు పరిష్కారం

- వరంగల్ పోలీస్ కమిషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 10321 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 83 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1079, ఈ పెట్టి కేసులు -6012, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-3003, సైబర్ కేసులు -227 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 83,48,202 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాపు బాట లక్ష విగ్రహాల ప్రదర్శన" పోస్టర్ ను ఆవిష్కరించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బాపు బాట లక్ష విగ్రహాల ప్రదర్శన" పోస్టర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మహాత్మా గాంధీ జీ జీవిత స్ఫూర్తి, ఆయన ఆలోచనలే మన సమాజానికి మార్గదర్శకం. ఆయన చూపిన అహింసా మార్గం, సత్యం %-% నిబద్ధత మన తరాలకు ఆదర్శం కావాలి" అన్నారు.ఇలాంటి విలువైన కార్యక్రమాలు సమాజంలో మంచి ఆలోచనలకు దారి తీస్తాయన్నారు.మనమంతా కలిసి బాపు బాటలో నడవాలి, అప్పుడు మాత్రమే సమాజంలో శాంతి, ఐకమత్యం సాధ్యం అవుతుంది" అని అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం నందు అక్టోబర్ 10,11,12 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ప్రదర్శన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, యూత్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కాలసాని సంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టీజీఈ హైట్స్‌లి ప్రాజెక్టును విజయవంతం చేయండి

- టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 14:**

పోలేపల్లి రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఖమ్మం జిల్లా మంత్రి భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు గార్ల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హోంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్డ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి సహకారంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బీఐ రిలేషన్ షిప్ మేనేజర్



రవీంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణా ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ , టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు,వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెపాల్గొన్నార తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి విమానాశ్రయంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నేడు తిరుపతిలో జరగనున్న మహిళా సాధికారత సాధన మొదటి జాతీయ సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకి తిరుపతి విమానాశ్రయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ డాక్టర్ కడియం కావ్య స్వాగతం పలికారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 300 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల సాధికారత, సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో వారి చురుకైన పాత్రను మరింతగా వెలుగులోకి తీసుకురావడం జరుగుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. మహిళల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకునే ఈ కార్యక్రమం సమాజానికి గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల హక్కులు, స్వతంత్రత, సమాన అవకాశాలు, సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరగనున్నాయని ఎంపీ తెలియజేసారు.



## వేంకటాద్రి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త**

హయత్ నగర్ డివిజన్ లోని వేంకటాద్రి కాలనీలో అదివారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజ్, విద్యుత్ దీపాలు , సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ ను కాలనీ వాసులు కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలను పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, కాలనీవాసులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నాగరాజు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కటకటాల్లోకి కీచక ఉపాధ్యాయుడు

- సైనిక్ స్కూల్ విద్యార్థినిని వేధించిన కేసులో అరెస్ట్

**తెలంగాణ నీలగిరి వార్త.**

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం లక్ష్మక్కపల్లి వెరిటాస్ సైనిక్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన ఈ అమానుష సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థినిపై ఉపాధ్యాయుడు ప్రణయ్ ఉపాధ్యాయ దినోత్సవానికి ముందు రోజు (సెప్టెంబర్ 4) క్లాస్ రూమ్ అలంకరణ పేరుతో సాయంత్రం పిలిపించుకొని క్లాస్ రూమ్ లో వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని విద్యార్థిని ధైర్యంగా ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసింది. అయితే విద్యార్థిని రక్షించాల్సిన ప్రిన్సిపాల్ ఇది బయట పెడితే టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తానని బెదిరించాడు. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థిని రాసి ఇచ్చిన వాంగ్మూలంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ములుగు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సదరు ఉపాధ్యాయుడిని ఎస్సై విజయ్ కుమార్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పాఠశాల యాజమాన్యంపై కూడా కేసు నమోదు చేసినట్లు సిఐ మహేందర్రెడ్డి తెలిపారు.

## సమగ్ర శానిటేషన్ విధానాల అధ్యయనానికి ఇండోర్ కు బల్దియా కార్పొరేటర్లు అధికారుల బృందం

జెండా ఊపి బస్సు లను ప్రారంభించిన శాసనసభ్యులు

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రతి సం. అగ్రస్థానం లో నిలిచే ఇండోర్ (మధ్యప్రదేశ్) నగరం అవలంబిస్తున్న సమగ్ర శానిటేషన్ విధానాల అధ్యయనానికి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్లు, అధికారుల బృందం ఆదివారం బల్దియా ప్రధాన కార్యాలయం నుండి బయలు దేరి వెళ్లారు.

ఈ సందర్భం గా వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బయలు దేరి బస్సుల ను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ సుదీర్ఘం గా ఉత్తమ సానిటేషన్ విధానా ల్లో భాగం గా తడి పొడి చెత్తను వేరు చేసి అందించడం సమగ్ర ట్రాన్స్పోర్ట్ స్టేషన్ల నిర్వహణ వంటి పద్ధతులను కొనసాగిస్తూ ప్రతి ఏటా మొదటి ర్యాంక్ లో కొనసాగుతున్న వినూత్న శానిటేషన్ విధానాలు అధ్యయనం చేసి నగరం లో అమలు చేయడం ద్వారా నగరానికి ఉత్తమ ర్యాంక్ దక్కే అవకాశం ఉంటుందని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.




## సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ విమోచన దినోత్సవం,మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి. బీజేపీ కాశిబుగ్గమండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశాల మేరకు ఆదివారం బీజేపీ కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత గారి ఆధ్వర్యంలో కాశిబుగ్గ పరిధిలోని రయ్యాన్ ప్యాలెస్ లో సేవా పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరై వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు తలపెట్టిన సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని అలాగే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. కాశిబుగ్గ మండల పరిధిలో రక్తదాన శిబిరాలను నిర్వహించాలని,స్వచ్ఛభారత్ కార్యక్రమం,ఆత్మ నిర్భర భారత్, వికసిత్ భారత్,అంశాలపై యువత,విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ కాశిబుగ్గ మండలం లో సానిటేషన్ వర్కర్స్ కి చిరెలు, మిలిటరీ వారికి సన్మానం యువతకు నరేంద్రమోదీ పరిపాలన గురించి అవగాహన కల్పించాలి అని అన్నారు

ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి,సేవా పక్షం జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజీత్ ,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్,జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్,జిల్లా కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్ సేవ పక్షం కో కన్వీనర్లు కొత్తం సంగీత్,కర్ణే రవీందర్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట సతీష్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు రాకేష్,మండల ఉపాధ్యక్షులు మామిడాల సతీష్,కార్యదర్శి శివరాత్రి నాగరాజు,దీప ఠాకూర్,పులి రాజు,మండల నాయకులు అల్లి అజయ్,ముచ్చర్ల ప్రభాకర్,బ్రహ్మం,రవిరాం,మడిపెల్లి నాగరాజు గౌడ్,గోగీకర్ క్రాంతి,గాదె అఖిల్ భగీరథ్,వంగరి ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా వేములవాడ లోని అమరవీరుల స్తూపం నుండి గుమ్మి పుల్లయ్య స్తూపం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం స్వతంత్ర సమరయోధుడు సాయుధపోరాట వీరుడు కామ్రేడ్ గుమ్మి పుల్లయ్య స్తూపం వద్ద వేములవాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద సుదర్శన్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో వేములవాడ నియోజకవర్గ స్థాయి లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హయాం లో ఎన్నో ఎకరాల భూములు పంచడం జరిగింది అని 100 సంవత్సల సుదీర్ఘ కాలంలో పేదల కోసం కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం సిపిఐ పార్టీ ఎనలేని పోరాటాలు చేసిందని, గతంలో నాంపల్లి పల్లగుట్ట తిప్పపురం భూడిదకుంట మర్రిపెల్లి వేములవాడ ఎల్లమ్మ వద్ద పేదలకు ఇచ్చినట్టు వంటి భూములను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని ఆ స్థలాలను విచారణ జరిపి రైతులకు అందించాలని కామ్రేడ్ బద్దం. ఎల్లారెడ్డి రావి. నారాయణ రెడ్డి గడ్డం తిరుపతి రెడ్డి అనబేరి ప్రభాకర్ రావు శ్రీనివాస్ రెడ్డి గుమ్మి పుల్లయ్య లాంటి వారు పేదల కోసం విముక్తి కోసం పని చేశారని వేములవాడ నియోజకవర్గం లో విచారణ జరిపి పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కాంగ్రెస్ పెద్దలు ఇచ్చేలా చూడాలని కోరడం జరిగింది కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించడం లోపూర్తిగా విఫలమ యిందని ప్రతి సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ నెరవేరలేదని ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని బడా కార్పొరేట్ శక్తులకోసం దేశ కార్మిక హక్కులను కేద్రం కాలరాస్తోందని అన్ని రంగాలలో కాంట్రాక్ట్ ఔట్ సౌర్సింగ్ విధానం రద్దు చేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగులు గానే నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వేములవాడ పట్టణ సిపిఐ కార్యదర్శి ఎల్ల దేవరాజు రూరల్ మండల కార్యదర్శి పండుగ పోచమల్లు భీడి కార్మిక సంఘ%శీ% జిల్లా నాయకురాలు కే వి అనసూర్య మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి పందుల మల్లేశం గ్రామపంచాయతి కార్మిక సంఘ%శీ% జిల్లా నాయకులు దుద్రపెల్లి రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధ్యాహన భోజన కార్మిక సంగం జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ కళ్ళేపెల్లి నర్సయ్య కోరేపు క్రాంతి పెంట లింగం గాజుల రమేష్ గుమ్మి పుల్లయ్య వారసులు గుమ్మి పవన్ మధు మహేష్ తదితర పార్టీ నాయకులు కార్మికులు కార్యకర్త లు పాల్గొన్నారు.






## 98 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీజేపీ నేత రేగుల శ్రీకాంత్ సహకారం మహిళకు ఆర్థికసాయం

### భగవంతరావు నగర్ 27 వార్డ్ బీజేపీ ఇంచార్జి రేగుల శ్రీకాంత్ సహాయం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్ కు చెందిన శ్రీ రామోజు లిఖిత భర్త గత కొద్ది నెలల క్రితం అనారోగ్యం బారినపడి మృతి చెందాడు దీంతో లి ఖిత పెద్ద దిక్కును కోల్పోయి కుమారుడిని పోషించుకుంటూ అద్దె ఇంట్లో కష్టతరమైన జీవనం సాగిస్తుంది కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని లిఖిత స్థానిక బీజేపీ నేత రేగుల శ్రీకాంత్ ను ఆశ్రయించింది ఇట్టి విషయాన్నీ రేగుల శ్రీకాంత్ '98 చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ట్రస్ట్ వారు రేగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రీ రామోజు లిఖితకు 10,000 రూపాయల చెక్కును ఆర్థిక సాయం అందజేశారు. మానవతా దృక్పధంతో ఆదుకున్న 98 చారిటబుల్ ట్రస్ట్ కు స్థానిక బీజేపీ నాయకులు రేగుల శ్రీకాంత్ కు శ్రీ రామోజు లిఖిత ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు హింగే శివమ్ కోశాధికారి సుమన్ ముఖ్య సలహాదారు బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ బీజేపీ నాయకులు సంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగానే ఉంది ఎవరో వెళ్ళినంత మాత్రాన పార్టీకి కలిగిన నష్టం ఏమీ లేదు

### కోనరావుపేట మండల శాఖ అధ్యక్షులు మల్యాల దేవయ్య

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం లో మా పార్టీ పటిష్టంగానే ఉంది ఎవరో వెళ్ళినంత మాత్రాన పార్టీకి కలిగిన నష్టం ఏమీ లేదు కోనరావుపేట మండలంలోని టిఆర్ఎస్ మండల శాఖ చాలా పటిష్టవంతంగా ఉందనీ ఎవరో ఇద్దరు పార్టీ మారినంత మాత్రాన పార్టీ అంతా ఖాళీ అయిందని కాంగ్రెస్ నాయకులు మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని మేము ఇక్కడ వద్దన్నవాళ్లే మీ దగ్గరకు వచ్చి పార్టీ మారారని వాళ్లతో మాకు జరిగే నష్టం ఏం లేదని మండల శాఖ అధ్యక్షులు మల్యాల దేవయ్య అన్నారు మా పార్టీ ఎప్పుడు నిండుకుండలా నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో పటిష్ట వంతంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు ఇచ్చట బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొవ్వూరు చేరుకున్న భారీ డ్రెడ్జింగ్ పడవ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు కాటన్ విగ్రహ జంక్షన్ వద్ద ఉన్న డ్రెడ్జింగ్ పడను తక్షణమే అధికారులు సీజ్ చెయ్యాలి. రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఉపాధ్యక్షులు నంబూరు శ్రీమన్నారాయణ అన్నారు. ఆదివారం కొవ్వూరు రైల్వే బ్రిడ్జి సమీపంలో భారీ డ్రెడ్జింగ్ పడవ చేరుకుంది. అనంతరం నంబూరు శివన్నారాయణ మాట్లాడుతూ జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలు ప్రకారం గోదావరి నదిలో డ్రెడ్జింగ్ చేయడానికి అనుమతి లేదని నదిలోమనుషులతోనే ఇసుక తవ్వకాలు జరపాలి కానీ భారీ యంత్రాలను ఉపయోగించరాదు ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి ఈ భారీ పడవను స్వాధీనం చేసుకుని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు కార్మికుల జీవనోపాధ్యాన్ని దెబ్బతీసేటటువంటి డ్రెడ్జింగ్ పడవలు అధికారులు స్వాధీనం చేసుకొనకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని ఆయన తెలియజేశారు.



## మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్దపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు పెట్రోల్ పంప్ ధాన్యం కొనుగోలు రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్ మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్ ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లో సోలార్ పవర్ ప్లాంట్ డైరీ యూనిట్స్ వంటి వాటిని ఎర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 20084 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వర్ తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికీ ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

## షబ్బీర్ అలీ ఫౌండేషన్ "ఆధ్వర్యం లో ఆర్థిక సహాయం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎల్లంపేట గ్రామం వెనుక తండా జీపీ కి చెందిన అజ్మీరా లింబా గారు 9రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది ,"షబ్బీర్ అలీ ఫౌండేషన్ "ఆధ్వర్యం లో ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ఈకార్యక్రమాలో కామారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రచారా కార్యదర్శి కెలోత్ స్వామి నాయక్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూక్యా రాజు రాథోడ్ బోడగుట్ట గ్రామా కమిటీ అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ అజ్మీరా సంతోష్ నాయక్ బలరాం గ్రామా పెద్దలు పాల్గోనడం జరిగింది వారికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని ఇంకా రాబోవు రోజులో 42% బీసీ రిజర్వేషన్ల అమలు జరుగుతుందని అని అన్నారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది కొత్త రేషన్ కార్డు గృహాలక్ష్మి పథకాలు కరెంటు ఫ్రీ ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల అందించడం జరిగిందని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో లోపు మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళ కి 2500 రూపాయలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు మరియు ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుంది.



## లింగంపేట కురుమ రజక మహిళ సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని సన్మానం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన మహిళా సంఘాలు రజక సంఘం నాయకులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మరియపొంగ కలిసి సన్మానించడం జరిగింది కురుమ సంఘానికి ప్రహరీ గోడ మరియు బోరు అలాగే భవనం ముందు బ్రిడ్జికి రజక సంఘానికి బోరు ఆగిపోయిన భవనానికి మహిళా సంఘ భవనానికి పూర్తిస్థాయిలో నిధులు సమకూరుస్తానని ఆమె ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లింగంపేట నుండి కురుమ రజక మహిళా సంఘాలు కాంగ్రెస్ నాయకులు శేఖర్ రవీందర్ రావు గణేష్ రాజు సుధాకర్ వినోద్ రవి రమేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడు తోందని చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు 600-800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతు విద్య వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ పిన్నింటి హనుమాన్లు బిల్లా కృష్ణహరి సిర్రం రవి కటకం శ్రీనివాస్ వివేక్ రెడ్డి అన్నం నరసయ్య మైలారం శ్రీనివాస్ నామాల శేఖర్ సగ్గు రాహుల్ వావిలాల నరసయ్య గుడిసె మనోజ్ నేరెళ్ల సాయి గుంటి కనకయ్య జవ్వాజి రాజశేఖర్ డాక్టర్ వెంకన్న కీసర యశ్వంత్ మామిండ్ల లక్ష్మీరాజ్యం హరీష్ గౌడ్ తడక రాజు ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన లయన్స్ క్లబ్

తాండూరు, సెప్టెంబర్ 14 :

ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. ఆదివారం మహబూబ్‌నగర్ అన్నపూర్ణ గార్డెన్స్ లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఎ ఉపాధ్యాయ దినోత్సవం శిక్షక్ వందనం కార్యక్రమంలో తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు బి.వెంకట్ రెడ్డి, ఏస్ ఎ (నాగులపల్లి,పెద్దేముల్),వి.సత్యం, ఏస్ ఎ జెడ్పిహెచ్ఏస్ ( కంద నెల్లి, పెద్దేముల్),శ్రీనివాస్, ఏస్ ఎ (పులమామిడి, వికారాబాద్) జి.విజయకుమార్, జి హెచ్ ఏం, (జీవంగి , బషీరాబాద్ ), టి.కృష్ణయ్య, జి హెచ్ ఏం, (పగిడియాళ్, యాలాల్)లను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ డాక్టర్ జి.మహేందర్ కుమార్ రెడ్డి, విశిష్ట అతిథిగా ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి , తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఆర్. శరణబసప్ప , కోశాధికారి లయన్ బిబ్బేలి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన టిడిపి వివాదంపై సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరులో జరిగిన జనసేన టిడిపి కొట్లాట వివాదంపై ఆదివారం దొమ్మేరు గ్రామంలో కొవ్వూరు ఏఎంసీ డైరెక్టర్ గంగుమళ్ళ స్వామి ఇంటి దగ్గర సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల ఎనిమిదో తేదీన కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీకి చెందిన కొవ్వూరు ఏఎంసి డైరెక్టర్ గంగుమల్ల స్వామి ని మై గాపుల బాలకృష్ణ ను కొంతమంది తెలుగుదేశం పార్టీ యువకులు కొట్టారని, ఆ విషయంపై ఆ రోజు రాత్రి గంగుమళ్ల స్వామి దొమ్మేరు గ్రామంలో తన ఇంటి వద్ద టెంట్ వేసి న్యాయం చేయాలని జనసేన నాయకులతో కలిసి తమకు న్యాయం చేయాలని కూర్చోవడం జరిగింది. కొవ్వూరుఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆరోజు రాత్రి గంగుమళ్ల స్వామి దగ్గరికి వచ్చి నేను నీకు న్యాయం చేస్తానని చెప్పడంతో వారు తొమ్మిదో తారీఖు ఉదయం మంత్రి కందుల దుర్గేష్ వద్దకు నిడదవోలు వెళ్లి మంత్రి కందుల దుర్గేషన్ కలిసి విషయం అంతా చెప్పడం జరిగింది. మంత్రి కందుల దుర్గేష్ నేను మీ నాయకులతో మాట్లాడతానని మీకు న్యాయం చేస్తానని వారికి తెలియజేశారు . ఈనెల 8 తారీకు నుండి 14వరకు మాకు ఎటువంటి న్యాయం జరగలేదని ఏ నాయకులు నాతో మాట్లాడలేదని, అంటూ ఆదివారం ఉదయం 10:30 గంటలకు గంగుమళ్ల స్వామి మరల దొమ్మేరులో తన ఇంటి వద్ద టెంట్ వేయడం జరిగింది. సమస్య తేలక పోతే ఆ రోజు కొట్టినప్పుడు చిరిగిపోయిన చొక్కా వేసుకుని ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని గంగమళ్ల స్వామి తెలియజేశారు ఈ విషయాన్ని అనంతరం కూటమి నాయకులు జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు పర్యాటక,సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు కొవ్వూరు నియోజకవర్గానికి శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తో జనసేన నాయకులు మాట్లాడారు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన దాడిపట్ల చర్చించడానికి మూడు రోజులలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చి బాబు ) సమక్షంలో ఈ సమావేశం జరుగునున్నది. జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజవర్గ మూడు మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అబద్ధాలకు కేరాఫ్ బి వి

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (14 సెప్టెంబర్)**

ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని ప్రతిపక్ష హోదాలో కూటమి ప్రభుత్వాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు ప్రశ్నిస్తే ఈ విషయం మీకు మింగుడు పడక అబద్ధాలు మాట్లాడడం సరికాదు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 100 పడకల హాస్పిటల్ పూర్తి చేస్తే మీ ప్రభుత్వం పేరు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు తెలుసు జగనన్న ప్రాణవాయువు కింద 25 లక్షలు తో ఆక్సిజన్ మిషన్ ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వంలో అది నిరుపయోగంగా ఉండిపోయింది బుట్టా రేణుక ప్రతిపక్ష హోదాలో ప్రశ్నిస్తే ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి గారు అత్యవసరంగా హాస్పిటల్స్ సిబ్బందితో మున్సిపల్ అధికారులతోనూ సమస్యలపై మాట్లాడడం నిజం కాదా,ప్రజలకు ఓపి తీసుకోవడానికి ఇబ్బందిగా ఉంది అని చెప్పడం వల్ల తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేయడం ఇది నిజం కాదా బుట్టా రేణుక సలహాలు ఇచ్చే వాళ్ళు ఎవరూ లేరు ఇప్పుడున్న మీ కూటమి ప్రభుత్వంలో సరిగా లేక ఒక వ్యక్తి గురించి టిడిపి నాయకులు పలు విధాలుగా మాట్లాడుకుంటున్నారని అది తెలుసు కోవాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి పై నిన్నటి దినమున పెట్టిన ప్రెస్ మీట్ పై మండిపడ్డారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, మాజీ కౌన్సిలర్ మధుబాబు,చేనేత మల్లి, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గార్లు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 2003 సంవత్సరంలోశంకుస్థాపన చేసి శిల ఫలకాలకే పరిమితం చేసి వదిలేసి మరి 2019 కు ముందు మరొకసారి శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి వదిలేసిన ఘనత మీకు దక్కుతుందని, మా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గారు ఏఐఐబి నిధులు ద్వారా 12.60 కోట్లు మంజూరు చేయించి ఐదు సంవత్సరాల కాల పరిమితిలోనే పూర్తి చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కె దక్కుతుందని,ఈ విషయాన్ని తెలుసుకోకుండా టిడిపి ప్రభుత్వం పూర్తి చేసింది అనడం ఎంతవరకు సమంజసం అని,శ్రీమతి బుట్టా రేణుక ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించి అక్కడే ఉన్న సూపరిండెంట్ మాట్లాడి హాస్పిటల్లో ఉన్న మౌలిక వసతులు,సిబ్బంది కొరత గురించి తెలుసుకొని మాట్లాడిందని, మీ మాదిరిగా ఇంట్లో ఆర్.సి బిల్డింగ్ కింద కూర్చొని ప్రెస్ మీట్ పెట్టలేదని, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి మాట్లాడితే మీకు మింగుడు పడడం లేదని,ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గురించి ప్రజలను అడిగితే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ మీ పేరే చెబుతారని మీరు తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో జ్వరాలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మున్సిపల్ కమిషనర్ గారికి ఫోన్ ద్వారా వర్షాలు పడి ఎమ్మిగనూరు పట్టణంలో గుంతలలో నీళ్లు ఆగి దోమలు ఎక్కువగా ఉండటంవల్ల దోమల కాటుకు గురై ప్రజలకు మలేరియా డెంగు వ్యాధులు ప్రభలుతాయని




ప్రజలను దృష్టిలో పెట్టుకొని మీరు శానిటరీ ఎక్కువగా చేయించాలని మాట్లాడితే మీరు ఎమ్మెల్యేగా ఉండి శానిటరింగ్ చేయించకుండా కల్లుబొల్లిమాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని బుట్టా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చిన ప్రజలకు కూర్చోవడానికి ఇబ్బందికరంగా ఉండడం వల్ల దాదాపు 300 కుర్చీలు, దుప్పట్లు పంపిణీ చేశామని, అత్యధిక విద్యార్థులు ఉన్న మాచాని సోమప్ప బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై బుట్టా ఫౌండేషన్ ద్వారా పనులు చేయిస్తామంటే కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుందని,శ్రీమతి బుట్టా రేణుక గారు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళల ముందుంటుందని, శ్రీమతి బుట్టా రేణుకు గారికి అవగాహన లేకుండా మాట్లాడటం అని అనడం ఎమ్మెల్యేకి ఎంతవరకు సమంజసమని, ఆమె ఐదు సంవత్సరాలుగా యం పి గా చేసిందని,ఆమె చేసే వ్యాపారాలలో దాదాపుగా 2000 మందికి ఉపాధి కల్పిస్తుందని, డీఎస్సీ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు భోజన వసతులు కల్పించిందని, నియోజకవర్గంలో నీటీ సమస్యలు తీర్చడానికి ఒక వాటర్ ట్యాంక్ అందుబాటులో పెట్టారని,ఎంతోమంది పేద విద్యార్థులకు చదువుకోడానికి ఆర్థిక సాయం చేస్తుందని, ఆమె గురించి మాట్లాడేటప్పుడు అన్ని తెలుసుకుని మాట్లాడాలని బి వి అంటే కేరాఫ్ అబద్దాలోని మండిపడ్డారు. ఒక డాక్టర్ గా చదివి క్రిటికల్ కేర్ యూనిట్ గురించి అవగాహన ఉండి దీనిపై ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని, ఒకసారి నేషనల్ హైవే ఉండాలని, మరోసారి నేషనల్ హైవేకు ప్రతిపాదన పెట్టానని అనడం సమంజసం కాదని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయ బజారి, పాల శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యూకే రాజశేఖర్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,నియోజకవర్గం అధ్యక్షులు నాగేంద్ర, పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు,ఎమ్మిగనూరు మండల యూత్ అధ్యక్షులు బసిరెడ్డి, కొనేండ్ల మండలం యూత్ అధ్యక్షులు జహంగీర్ భాష,జిల్లా బి సి సెల్ కార్యదర్శి వడ్డే వీరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాముడు, 18 వ వార్డు ఇంచార్జ్ సోమేష్, పట్టణ బీసీ సెల్ కార్యదర్శి మంజునాథ్, కనకవీడు చంద్రశేఖర్ ఆచారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యూరియా అవసరమైన నిల్వలు ఉన్నాయి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు దొమ్మేరు సొసైటీ నందు రైతులకు వివిధ పంటలలో వాడవలసిన నత్రజని అలాగే అధిక మోతాదులో నత్రజని వాడడం వల్ల వచ్చే నష్టాలు గురించి రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు రైతులకు వివరించారు. ఆదివారం దొమ్మేరు సొసైటీలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు రైతులకు నానో యూరియా పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.నత్రజని యూరియా బస్తా రూపంలో వాడడం వల్ల మొక్కలకు 35 శాతం మాత్రమే ఉపయోగపడుతుందని మిగతాది 65శాతం వివిధ రూపాల్లో ఆవిరి అవుతుందని తెలియజేశారు. అలాగే పైపాటిగా నత్రజని నానో యూరియా స్ప్రేయింగ్ పద్ధతిలో వాడడం వల్ల 90శాతం వరకు మొక్కలకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలని తెలియ చేసారు. రైతులకు అవసరమైన యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కొరత ఎక్కడా లేదని దొమ్మేరు సొసైటీలో పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు యూరియాకు బదులు నానో యూరియా వాడాలని పంటలకు నాన్న వీర 90 శాతం పని చేస్తుందని రైతులకు అవగాహన కల్పించారు

అలాగే జిల్లా కోపరేటివ్ అధికారి మాట్లాడుతూ అన్ని సహకార సంఘాలలో యూరియా అందుబాటులో ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి తాసిల్దార్ ఎం దుర్గాప్రసాద్ దొమ్మేరు వైస్ ప్రెసిడెంట్ కలగర సుబ్బారావు .జిల్లా సహకార శాఖ అధికారి ముళ్ళపూడి వెంకట రమణ , మండల వ్యవసాయ అధికారి గంగాధర్ దొమ్మేరు సొసైటి చైర్ పర్సన్ గారపాటి రామ కృష్ణ పర్సన్ సిద్ధగని సావిత్రమ్మ,సంఘ కార్యదర్శి కరిబండి ప్రసాద్ యలమర్తి రాంబాబుమురమళ్ళ సత్యనారాయణ జజ్జవరపు నాగేశ్వరరావు మేకల శ్రీను కలగర హరిబాబు పెండ్యాల అప్పారావు కలగర రంగారావునలమాటి కోటిబాబు గారపాటి ప్రసాద్ వట్టికుటి తాతాజీ గారపాటి శ్రీ దేవి మాజీ జెడ్పిటిసి వాడవెల్లి నాగేశ్వరరావు వాడవెల్లి సూరిబాబు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నిరాశ్రయులైన వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది

### - ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**చాగల్లు/కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

విపత్తు కారణంగా ఇల్లు కోల్పోయిన వారిని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. చాగల్లులో శనివారం కురిసిన భారీ వర్షానికి తాటాకిల్లు నేలవాలిన కుటుంబాన్ని ఎమ్మెల్యే ముప్పిటి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. విపత్తు కారణంగా నిరాశ్రయులైన కుటుంబంలోని ఇద్దరు చిన్నారులను గురుకుల పాఠశాలలలో చేర్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. అదేవిధంగా %ూ%4 కార్యక్రమంలో నిరాశ్రయులైన కుటుంబాన్ని ఆదుకునేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అనంతరం నెలటూరు ఎంపీటీసీ తాళ్లూరి రమ్యశ్రీ 5 వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. దీనిలో భాగంగానే అనారోగ్యానికి గురైన టీడీపీ మహిళా కార్యకర్తలని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మెరికమ్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, కరుటూరి సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జొన్నకూటి సుబ్బారావు, ఊనగట్ల సొసైటీ చైర్మన్ బొల్లిన .నాగేంద్ర, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు బీజేపీ, తాళ్లూరి ప్రసాద్, జనసేన చాగల్లు మండల అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి, మిరియాల సతీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని అమలు చేయాలని సోమవారం చలో విజయవాడ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తూర్పుగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఆదివారం కొవ్వూరులో స్థానిక సంఘ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మైగాపుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందర్ బాబు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తెచ్చిన 1214 మోమో ను రద్దుచేసి నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయకుండా నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని తీవ్రంగా విమర్శించారు రాష్ట్రంలో 35 లక్షల నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కాపాడడంలో ఆపదలో ఆదుకోవడంలో నిర్మాణ కార్మికుల సంక్షేమచట్టాన్ని అమలు చేసి వారి నిధుల్ని వారికి చట్టబద్ధంగా అందించడంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందన్నారు గడిచిన ఆరున్నర సంవత్సరాలుగా చనిపోయిన వికలాంగులైన హాస్పటల్ పాలైన వారందరికీ పథకాలు అందించాలని బోర్డును పున ప్రారంభించాలని సోమవారం జరుగుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి రామకృష్ణ మాణిక్ రెడ్డి హరిబాబు జొన్నల రాంబాబు స్థానిక సంఘాల నాయకత్వం పాల్గొన్నారు



## 2019 రైళ్ల హాల్ట్ కోసం నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రైల్వేస్టేషన్లో 2019కి ముందు ఉన్న 34 రైలు హాల్ట్ ను యధావిధిగా పునర్ధించాలని రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు ఆదివారం నిరసన తెలియజేశారు. కొవ్వూరు రైల్వే సమితికి మద్దతు పలికిన కొవ్వూరు కు చెందిన యూనిటీ అండ్ స్ట్రెంగ్త్ అసోసియేషన్లి సభ్యులు..కొవ్వూరు పట్టణం యొక్క పునర్వైభవమ్ కోసం ఆదివారం కొవ్వూరు రైల్వే స్టేషన్ ఎదురుగా నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తొందర్లో రైల్వే హాల్ట్ పై స్పందన లేకపోతే నిరాహార దీక్ష చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు విల్సన్ రాజు, చామర్తి విశ్వనాథం, వల్లూరి రవి, వివి రావు, రాజేష్ జైన్, వైకే శ్రీనివాస్ మరియు దారం హరి, సాకా పుల్లారావు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ అమలులో కూటమి విఫలం తలారి

**తాళ్లపూడి/ కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలులో విఫలమైందని కొవ్వూరు నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. తాళ్లపూడి మండలంలోని పోచవరంలో ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కొవ్వూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ , మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు , మండల నాయకులు కలిసి గ్రామంలో బాబు షూరిటీ.... మోసం గ్యారంటీ పై రచ్చబండ నిర్వహించి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం తీసుకుని వచ్చి రాష్ట్రానికి ఆదాయం లేకుండా చేసిందని అన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఏటా ఆదాయం వచ్చేదని అన్నారు. సూపర్ సిక్స్ ఫథకాలు అమలు చేకుండా ఉండడం మోసం కాదా అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరావు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు కొమ్మిరెడ్డి పరశు రామారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్‌బాబు, రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి పరిమి సోమరాజు, కొవ్వూరు పట్టణ కన్వినర్ చిట్టూరి అన్నవరం, రాష్ట్ర ఎస్సీ సెల్‌కార్యదర్శి పిట్టా శ్రీనివాస్, గ్రామకమిటీ అధ్యక్షుడు మద్దుకూరి దొరబాబు, వైస్ ఎంపీపీ కోదాటి కనకయ్య, పార్టీ ముఖ్య నాయకులు తోట రామకృష్ణ, వంబోలు పోశిబాబు, ఉప్పలపాటి మోహన్, గండి రాంబాబు, కొసన శివ, వల్లభశెట్టి శ్రీనివాస్, మమత, కవలనాగేశ్వరరావు, చిక్కాల మహేష్, గన్నిన రత్నాజీ, బట్టు సుబ్బారావు, మండిగ గిరి, పోశిబాబు, గ్రామానికి చెందిన నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.